

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 109 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 17, మార్చి 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# బీసీ కుల గణనపై క్లారిటీ ఇవ్వండి !






## బీసీ రిజర్వేషన్ల పెరుగుదలపై స్పష్టత రావాల్సి ఉంది

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

బీసీ కులగణనపై నేటికీ స్పష్టత రాకపోవడం మరిన్ని ఉద్యమాలను రెచ్చగొట్టే విధంగా ఉందంటూ డాక్టర్ బరిగెల శివ తేల్చి చెప్పారు. భారతదేశ వ్యాప్తంగా బీసీ కులగణనకు తగిన న్యాయం చేస్తున్నామంటూ ప్రభుత్వం తెలంగాణ బీసీ ప్రజలకు హామీ ఇవ్వడంతో పాటు బీసీ కులగణన లెక్కల స్పష్టత కోసం కుటుంబ సర్వే నిర్వహించి తగినవిధంగా బీసీ జనాభా లెక్కలు తేల్చామని అసెంబ్లీ సాక్షిగా హామీ ఇస్తున్నప్పటికిని బీసీ నేతలు తెలంగాణ ప్రజలు బీసీ ఉద్యమ పోరాట యోధులు ఇప్పటికీ అంగీకరించకపోవడం బీసీ కులగణనపై స్పష్టత రాకుండా పోయిందన్నారు. వాడివేడిగా సాగుతున్న అసెంబ్లీ సమావేశాలలో ప్రభుత్వ పక్షం ప్రతిపక్షం నువ్వా నేనా అంటూ హోరాహోరీగా చర్చోప చర్చలు కొనసాగిస్తూ అసెంబ్లీలో నాయకులను తెలంగాణ ప్రజలను హోరెత్తిస్తున్నారన్నారు. 2024 బీసీ కులగణన కుటుంబ సర్వే నివేదికల ఆధారంగా 54 శాతానికి పైబడి బీసీల జనాభా కలదని తెలంగాణ ప్రభుత్వం తేల్చి చెప్పడం ఒక్కసారిగా బీసీ ఉద్యమకారులు తిరుగుబాటు ఉద్యమాన్ని చేసి కులగణన లెక్కలు ప్రభుత్వ నివేదికలు తప్పులుగా ఉన్నాయని ఒక్కసారిగా ఉవ్వెత్తున ఉద్యమాలు కొనసాగించారన్నారు. 2011 జనాభా లెక్కల ఆధారంగా కొంచెం అటు ఇటు లెక్కలను సరిచేసి చివరి నివేదికను ప్రకటించడం పట్ల బీసీ నేతలు,బీసీ ప్రజలు అసంతృప్తిగా ఉన్నారన్నారు. 2016 జనాభా లెక్కల ఆధారంగా అప్పటి ప్రభుత్వం 37శాతం కలిగిన బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచి అప్పటి జనాభా లెక్కలకు సరి సమానంగా న్యాయం చేయాల్సింది పోగా సుమారుగా 8

- మిగతా 2లో..



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

అసెంబ్లీలో సంపూర్తిగా చర్చ జరగాలి

2011... 2016... 2024...
బీసీ కులగణన సర్వే నివేదికలలో ఏది ప్రామాణికంగా తీసుకుంటున్నారు

బీసీ రిజర్వేషన్లకు అనుకూలంగా పదవులు కేటాయిస్తారా!

రాజ్యాధికారం కోసమే పోరాటమన్న నాయకులు తోకముడిచారెందుకు

ఐక్య ఉద్యమానికి సిద్ధమవుతున్న బీసీ నేతలు

నాన్చి నాన్చి ఉద్యమాలకు తావిస్తున్న ప్రభుత్వం

ప్రతిపక్షాలను రెచ్చగొడుతున్న ప్రభుత్వం

డాక్టర్ బరిగెల శివ

# జై భీమ్ చైర్మన్‌కు చిరు సన్మానం




కష్టపడి పనిచేస్తూ నైతిక విలువలతో జీవిస్తున్నారు

మాదిగలు అన్ని రంగాల్లో ఎదగాలి

మాస్టర్ ఇంటలెక్చువల్ అసోసియేషన్‌కు విశేష పేరు ప్రఖ్యాతలు కలవు

సమాజాన్ని చైతన్య పరచడంలో తను ఎప్పుడు ముందే ఉంటాను

**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**

హైదరాబాదులోని అశోక హోటల్లో మాస్టర్స్ ఇంటలెక్చువల్ ఫోరం వారు ఆదివారం కీలక సమావేశం నిర్వహించారు.సమావేశంలో మేధావులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జై భీమ్ సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ బరిగెల శివను మాస్టర్ ఇంటలెక్చువల్ అసోసియేషన్ ఫౌండర్ అండ్ మెంబర్ ఆచార్య విద్యాసాగర్,కమిటీ సభ్యులు జన్ను నరేందర్ అనిల్, వినయ్,మేధావులంతా కలిసి జై భీమ్ చైర్మన్ కు చిరు సన్మానం చేశారు. సమాజాన్ని ప్రభావితం చేసే క్రమంలో అత్యంత ప్రాధాన్యతను కనపరుస్తున్నా జై భీమ్ సంస్థల చైర్మన్ కు మాస్టర్ ఇంటలెక్చువల్ అసోసియేషన్ తోడుగా ఉంటుందని అభినందనలతో హామీయిచ్చారు.ఎన్ని కష్టాలు ,ఎన్ని అవాంతరాలు, ఎన్ని అసాంఘిక శక్తుల దాడులు, ఎన్ని కుట్రలు , ఎన్ని ఆర్థికపరమైన సమస్యలు ఎదురైనా అన్నిటిని తట్టుకొని భరిస్తూ సమాజాన్ని మొక్కవోని విశ్వాసంతో గౌరవిస్తూ తెలంగాణ ప్రజల్ని పార్టీలకతీతంగా ప్రభావితం చేయడంలో క్రియాశీలక పాత్ర పోషిస్తానని ఇంటలెక్చువల్ సభ్యులకు జై భీమ్ చైర్మన్ హామీయిచ్చారు.

## స్వశక్తితో బ్రతకడం ద్వారా మహిళల ఆత్మగౌరవం మరింతగా పెరుగుతుంది

డీజీపి జితేందర్ ఐపీఎస్

వివక్ష లేని సమాజం మహిళల హక్కు.సమానత్వమే మనం వారికిచ్చే గౌరవం: సీపీ సుధీర్ బాబు ఐపీఎస్

2




## టీ ఉద్యోగుల డైరీని ఆవిష్కరించిన సీఎం

ప్రత్యేక చిట్ చాట్ లో 20 నిమిషాల పాటు మనసు విప్పి మాట్లాడారు

రాష్ట్రం కష్టంలో ఉన్నప్పుడు ఉద్యోగులు అండగా నిలవాలి

జర్నలిస్టులు సమాజంలో నిజాయితీ కోసం నిలబడాలి

వివరాలు 2లో

## ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలసిన సీపీ

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**



జనగామ జిల్లా ఘన్పూర్ నియోజకవర్గంలోని శివునిపల్లి గ్రామ శివారులో ప్రాంతంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొనేందుకు ఆదివారం మధ్యాహ్నం సభాస్థలి వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు హెలికాప్టర్లో చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ రేవంత్ రెడ్డిని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలు అందజేశారు.

## సోషల్ మీడియా కుట్రల్ని అరికట్టాల్సిందే

రాజకీయాలకు సంబంధం లేని మహిళలను దూషించడం నేరం

సీఎం కుటుంబ సభ్యుల్లోని మహిళలను బయటకు లాగితే జర్నలిస్టులమే తంతాం

గలీజు వెధవల్లారా జర్నలిజం పరువు తీయకండిరా

రాజకీయంగా సీఎంని ఎదుర్కోండి

మహిళల జోలికి వస్తే తొండలు సొర్రించి చితకబాదుతాం

ఆడవాళ్లు అంటే గౌరవం లేనోళ్ళు పుట్టుకలో లోపం కలిగినోళ్లే

ఏం సంస్కృతికి అలవాటు పడుతున్నారో అర్థం కావడం లేదా.!

మహిళలను గౌరవించకుంటే సీఎం దాకా ఎందుకు మేమే గుడ్డలుడదీసి తంతాం

డాక్టర్ బరిగెల శివ

2



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem



# కేయూలో ఇంజనీరింగ్ కాలేజీలో టెక్నోల సందడి









**సంప్రదాయ వంటకలు.. చూడ ముచ్చటైన ఆటలు..**
**ప్రత్యేక ఆకర్షణగా మెహందీ డిజైన్లు..**
**ప్లాష్ మాబ్తో అదరగొట్టిన స్టూడెంట్స్..**
**మినీ ప్రపంచానికి తలపించిన కేయూ కో ఎడ్ ఇంజనీరింగ్ కళాశాల**

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**

కాకతీయ యూనివర్సిటీ కో ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాల మినీ ప్రపంచానికి తలపిస్తోంది. కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించే అల్యూమీన- 2025 టెక్నోల సందడిలో భాగంగా మొదటి రోజు ఆదివారం ఇంజనీరింగ్ విద్యార్థుల సంప్రదాయ దినోత్సవాన్ని నిర్వహించారు.. కళాశాల ఇంజనీరింగ్ టెక్నో విద్యార్థులు సంప్రదాయకరమైన దుస్తులు ధరించారు. అల్యూమినా- 2025 పేరుతో విద్యార్థులకు రెండు రోజుల పాటు ప్రత్యేక సందడి నిర్వహిస్తున్నారు. ఆదివారం కళాశాల అవరణలో సంప్రదాయ వంటాకాలను తయారు చేసుకుని తొటి విద్యార్థులకు పంచుకుని తింటూ సందడి చేశారు. అధ్యాపకులకు విద్యార్థినీలు మెహందీ డిజైన్లు వేస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఇంజనీరింగ్ విద్యార్థులు ఎలక్ట్రికల్స్, కంప్యూటర్స్, మెకానికల్, సివిల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్స్ సైన్స్, ఈఈఈ విభాగాల విద్యార్థులు ఫోటో ఫ్రేమ్లు సుందరంగా తయారు చేశారు. ఫోటోలను విభిన్న రూపాల్లో ప్రత్యేక ఆకర్షణీయంగా సృష్టించారు.గ్రూపు ఫోటోలతో అదరగొట్టారు. విద్యార్థులు అధ్యాపకుల చేతులకు తీరొక్క డిజైన్లతోనూ మోహందీ వేసి తమ ప్రతిభ చూపారు. మహిళ అధ్యాపకుల మనస్సులను గెలుచుకున్నారు. కార్యక్రమాల్లో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్.రమణ, ఈఈఈ విభాగం బీవోఎస్ ఛైర్పర్సన్ ఎం. సుమలత, ఇతర అధ్యాపకులు ఎం.వాణి, ఈ.రాజేశ్వరి, వందన, డి.భాగ్యలక్ష్మి, బి.శ్రీలత ,రేఖ, సౌజన్య, స్వప్న, ప్రియాంక, డాక్టర్ బి. అనిల్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ నేతాజీ, సూపరింటెండెంట్ బొల్నేపాక ప్రభాకర్, డాక్టర్ సంగాల ఎప్రాప్రాజ్, ఇంద విజయరావు తదితరులు పాల్గొన్నారు.

**టెక్నోలు ప్లాష్ మాబ్లో అదరగొట్టారు..**

ఆదివారం సాయంత్రం కళాశాల విద్యార్థులు నిర్వహించిన ప్లాబ్ మాబ్లో అద్భుత నృత్యాలతో అదరగొట్టారు.నేడు కో ఎడ్ ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవం కాకతీయ యూనివర్సిటీ కో ఎడ్యుకేషన్ కళాశాల స్పోర్ట్స్, కల్చర్ డేను సోమవారం సాయంత్రం 4 గంటలకు నిర్వహిస్తారు. దీనికి ముఖ్యఅతిథిగా కేయూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్ రెడ్డి, విశిష్ట అతిథిగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రంతో పాటు ప్రత్యేక ఆహ్వానితులుగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఇండియా హాకి టీం రిటైర్డు కోచ్ పి. మధుకరణ్, హనుమకొండ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్,కె. దేవేందర్ రెడ్డి హాజరుకానున్నారు. సభాధ్యక్షులుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.రమణ వ్యవరిస్తారు. కల్చరర్, స్పోర్ట్స్ కన్వీనర్లుగా డాక్టర్ సీహెచ్ రాధిక, డాక్టర్ వి. మహేందర్, డాక్టర్ ఎమీ ఇసీం ఇక్బాల్, డాక్టర్ కె.శ్రీధర్కుమార్, డాక్టర్ఎం.కల్పనాదేవి, ఎం. వాణి, డాక్టర్ బి. అనిల్కుమార్, డాక్టర్ ఎ.కుమారస్వామిలు వ్యవహరించనున్నారు.




# న్యాయం కోసం నిరవధిక దీక్షలు

**ఏకశిలా పార్క్ వేదికగా ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్,ఎంఎస్పి దీక్షలు చేపట్టారు**
**మాదిగ నిరుద్యోగులకు న్యాయం చేయాలి**
**సీఎం రేవంత్ రెడ్డి మాటిచ్చి మోసగించడం సరైనది కాదు**
**ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత వచ్చాకే ఉద్యోగాలకు కేటాయించాలి**
**మాదిగల సహనాన్ని పరీక్షించొద్దు**
**ఆచార్యులు పోడేటి శ్రీనివాస్**



**హనుమకొండ జై భీమ్ న్యూస్:-**

ఎమ్మార్పీఎస్,ఎంఎస్ఎఫ్ ఎంఈఎఫ్, ఎంఎస్పి సంఘాల నేతలు సంయుక్తంగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు ఎనిమిదవ రోజుకు చేరుకున్నాయి. హన్మకొండలోని ఏకశిలా పార్కు వద్ద ఆదివారం నిరవధిక దీక్షను యధావిధిగా కొనసాగించారు. ఈ నిరవధిక దీక్షను కాకతీయ విశ్వవిద్యాలయ బయోటెక్నాలజీ విభాగ ఆచార్యులు పోడేటి శ్రీనివాస్ ప్రారంభించారు.మాదిగ ఉద్యోగ నేతల సంఘాల తరపున రాష్ట్రవ్యాప్తంగా బాధ్యత తీసుకొని రిలే నిరాహార దీక్షలు కొనసాగించుటలో ప్రధాన భూమిక పోషిస్తున్న డాక్టర్ పుల్ల శ్రీనివాస్ జాతీయ ఎన్జీవోస్ ఉపాధ్యక్షులు ఆదివారం ఏకశిలా పార్కు వద్ద మంద రాజు అధ్యక్షతన నిర్వహించబడుతున్న నిరవధిక దీక్షలో పాల్గొనడం విశేషంగా మారింది.తదనంతరం మేధావి వర్గమైన ఇరువురు శ్రీనివాసులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ఈఎఫ్ ఉద్యోగులు మాదిగ నిరుద్యోగుల హక్కుల కోసం ఏకధాటి మీదికి వచ్చి నిరవధిక దీక్షలు చేస్తూ పోరాటాలు కొనసాగించడం శుభ పరిణామమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ మాదిగ ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చి నిరూపించాలన్నారు. 76 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో అట్టడుగు వర్గాల్లో అనిచివేయబడ్డ జాతి కేవలం మాదిగ జాతేనన్న సంగతిని ప్రభుత్వానికి గుర్తుచేశారు. సరిగ్గా ప్రభుత్వ ఉద్యోగాలు దక్కే సమయంలోనే మరొకసారి కండ్ల ముందు మాదిగ జాతి మోసపోతుండడం భరించలేకపోతున్నామన్నారు. గ్రూప్ వన్, గ్రూప్ టు, గ్రూప్ త్రీ ఇతరత్రా ఉన్నత ఉద్యోగాలలో రిజర్వేషన్ హక్కుల ప్రకారం ఉద్యోగాలు పొందుకోవాల్సిన మాదిగ జాతీయులు మాదిగ నిరుద్యోగులు రిజర్వేషన్ అమలులోని చట్టబద్ధత ఆలస్యం అవుతున్నందున వెనుకబడిపోతారేమోనని భయాందోళనలు చెందుతున్నామన్నారు. ఎస్సీ ఉపకులాలకు ఎస్సీ వర్గీయులకు తక్షణమే న్యాయం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ అమలును చట్టబద్ధతతో కూడిన ఆమోదం తెలిపి న్యాయం చేయాలన్నారు. రిజర్వేషన్ల హక్కులలో జరిగిన పొరపచ్చులను తక్షణమే సవరించి జనాభా లెక్కల ఆధారంగా రిజర్వేషన్ల శాతాన్ని పెంచి ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. నిజాయితీ గలిగిన ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల ఉద్యమ పోరాటాలకు,ప్రాణ త్యాగాలకు ప్రభుత్వం గౌరవమిచ్చి తీరాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఉద్యమాలు కేవలం మాదిగ జాతీయుల హక్కుల కోసమే కాకుండా ఎస్సీ ఉపకులాలకు న్యాయం చేకూర్చబడే విధంగా పోరాడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య పోడేటి శ్రీనివాస్ డాక్టర్ పుల్ల శ్రీనివాస్ లతో పాటు అరిశం స్వామి, కుమ్మరి రాజయ్య, ఏ మురళి, కొత్తూరు ప్రభాకర్, తోట. శ్రీనివాస్, మంద.రాజు, మామిడిపల్లి. బాబు, జి. సుమన్, ఎస్. కరుణాకర్, జే.సదానందం, జే. ఆదమ్, నెల్సన్, సంపత్ ,ఎన్.రాజు, బి.స్వామి, సుదర్శన్, సుమన్, రాజు, కిరణ్,ఎం.వేదం, ఇతర ఉద్యోగ సంఘాల నేతలు పాల్గొన్నారు.

# ఉద్యోగం పర్మినెంట్ కావాలంటే నాతో ఎంజాయ్ చేయ్

**కోర్టు బెంచ్ క్లర్క్ లైంగిక వేధింపులు..**

**భద్రాద్రి కొత్తగూడెం జై భీమ్ న్యూస్**

జిల్లాలో దారుణమైన ఘటన వెలుగులోకి వచ్చింది వివరాలలోకి వెళితే... అందరికీ న్యాయం జరిగే కోర్టులోనే మహిళా ఉద్యోగికి లైంగిక వేధింపులు ఎదురయ్యాయి. ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో ఉద్యోగి మహిళా ఉద్యోగిరాలిని లైంగికంగా వేధిస్తున్నాడు. సదరు మహిళతో కోర్టు బెంచ్ క్లర్క్ సత్యనారాయణ నీచపు పనులు ఒడిగట్టాడు. అసభ్యంగా తాకుతూ ఆమెను ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. ట్యూబెక్టమీ చేయించుకున్నావా.. ఎంజాయ్ చేద్దామా అంటూ వికృత చేష్టలకు పాల్పడుతున్నాడు. నీకు ఏం కావాలన్నా అడుగు చేస్తా.. నాకు కావాల్సింది నాకు ఇచ్చేయ్ అంటూ వేధిస్తున్నాడని మహిళా ఉద్యోగి ఆవేదన వ్యక్తం చేసింది. తనకు సహకరిస్తే ఉద్యోగం పర్మినెంట్ చేయిస్తానంటూ సత్యనారాయణ ఆఫర్లు ఇచ్చాడు. క్లర్క్ సత్యనారాయణ వేధింపులు తాళలేక సదరు మహిళా ఉద్యోగి పోలీసులను ఆశ్రయించింది. ఆ మహిళా ఉద్యోగి సత్యనారాయణపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. బిఎన్ఎస్ సెక్షన్ 74, 75, 78 కింద కేసు నమోదు చేశారు.

# భక్త జన సంద్రం మల్లన్న క్షేత్రం



**ఐనవోలు: (జై భీమ్ న్యూస్)**

తెలంగాణలోని శైవ క్షేత్రా ల్లో ఒకటైన ఐనవోలు మల్లికార్జున స్వామి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు.స్వామి దర్శనం కోసం రాష్ట్ర నలుమూలల నుంచి వేల సంఖ్యలో భక్తులు తరలిరాగా ఆలయ ప్రాంగణమంతా కిటకిటలాడింది. భక్తులు శివ నామ స్మరణతో మల్లన్న ఆలయమంతా మార్మోగిపోయింది.కోరిన కోర్కెలు తీర్చే కోరమీసాల మల్లన్న స్వామికి భక్తులు భక్తి ప్రపత్తులతో బోనం నివేదించి పట్నాలు వేసి,ఒళ్లు పడుతూ మొక్కులు చెల్లించుకున్నారు.తలనీలాలు సమర్పించి పుణ్యస్నానమాచరించారు.స్వామివారిని దర్శించుకుని పట్టువస్త్రాలు,బండారి, ఒడిబియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఎల్లమ్మతల్లికి కల్లు, బెల్లంపానకం శాకపెట్టి బోనం నివేదించారు. తమను చల్లగా కాపాడుమని వేడుకున్నారు.కోరిన కోరికలు తీర్చుమని వేడుకుంటూ ముడుపులు కట్టారు. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో వీవీఐపీ, రూ.100, రూ.50, ఉచిత దర్శన క్యూలైన్లలో బారులుతీరారు. స్వామివారి దర్శనానికి సుమారు 2గంటల పాటు సమయం పట్టింది.భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ సిబ్బంది తగిన ఏర్పాట్లు చేశారు.

# బిఆర్ఎస్ వి కేయు ఇంచార్జి జెట్టి రాజేందర్ ముందస్తు అరెస్టు



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ పర్యటన నేపథ్యంలో హసన్ పర్తి మండలం బైరాన్ పల్లి గ్రామంలో బిఆర్ఎస్ వి కేయు ఇంచార్జి జెట్టి రాజేందర్ ను ముందస్తుగా అర్ధరాత్రి ఇంట్లో నుండి అదుపులోకి తీసుకుని కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఏడాది పాలనలోనే అన్యాయంగ అక్రమ అరెస్టులు చేస్తూ ప్రజా పాలనగా, ఇందిరమ్మ రాజ్యంగా ప్రకటించుకోవడం వారి దౌర్భాగ్య పాలనకు నిదర్శనమని బిఆర్ఎస్ వి కేయు ఇంచార్జి జెట్టి రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హసన్ పర్తి మండలం బైరంపల్లి గ్రామంలో గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో యువజన కాంగ్రెస్ నాయకుడు క్యాతం రాజ్కుమార్ నాన్నగారైన ఖ్యాతం మహేష్ మృతిచెందగా వారి కుటుంబాన్ని వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు పరామర్శించి ఆర్థిక సహాయం చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మృతుని కుటుంబానికి ఇందిరమ్మ పథకంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని మృతుని కుమారునికి రాజీవ్ యువ వికాసం పథకంతో ఉపాధి అవకాశం కల్పించి కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానిక కాంగ్రెస్ నాయకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువజన కాంగ్రెస్ నాయకులు జట్టి యుగేందర్. రుద్రారపు అనిల్, రెమిడి నితిన్, ముల్కలపెల్లి రవికుమార్, జట్టి సుప్రవీన్, మంద రాజు, ఎగోళం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# మెట్రోలో బెట్టింగ్ యాప్ ప్రకటనలపై నెటిజన్లు ఫైర్

**ఐపీఎస్ ఆఫీసర్ సజ్జనార్‌కు విజ్ఞప్తి**
**బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్‌పై సజ్జనార్ ట్విట్టర్ వార్**
**మాజీ పోలీస్ బాస్ ట్వీట్లతో సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ల అరెస్టు**

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

మధ్యతరగతి కుటుంబాలను అప్పుల ఊబిలోకి నెడుతున్న, ఆత్మహత్యలకు కారణమవుతున్న బెట్టింగ్ యాప్ లపై ఐపీఎస్ అధికారి, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ట్విట్టర్ వార్ చేస్తున్న విషయం తెలిసిందే. బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేస్తున్న పలువురు సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లపై సజ్జనార్ మండిపడుతూ ట్వీట్లు పెట్టడంతో పోలీసులు స్పందించి పలువురిని అరెస్టు చేయడం జరిగింది. ట్విట్టర్ ద్వారా ఈ ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ ల మోసాలపై సజ్జనార్ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. బెట్టింగ్ ఆడి అప్పులపాలు కావొద్దని, జీవితాలను ఆగం చేసుకోవద్దని చెబుతున్నారు. ఈ క్రమంలోనే సజ్జనార్ కు నెటిజన్లు కీలక విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ మెట్రోలో ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ ల ప్రకటనలు తొలగించేలా చూడాలని కోరారు. 'ఎందరినో బలి తీసుకొని, ఎన్నో కుటుంబాలను ఆగం చేసిన ఈ బెట్టింగ్ మహమ్మారిపై, వాటిని ప్రమోట్ చేస్తున్న ఇన్ ఫ్లూయెన్సర్లపై చేస్తున్న పోరాటానికి మీకు ధన్యవాదాలు సార్. ఒకవైపు మీరు ఈ మాఫియాపై యుద్ధం చేస్తుంటే, మరోవైపు మన హైదరాబాద్ మెట్రోలో ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ ల ప్రకటనలు ఇలా కనిపిస్తున్నాయి. ఇలాంటి ప్రకటనలకు హైదరాబాద్ మెట్రో ఎలా అనుమతిచ్చింది? దయచేసి దీనిపై చర్యలు తీసుకోగలరు' అంటూ తరుణ్ రెడ్డి అనే యూజర్ ట్విట్టర్ ద్వారా సజ్జనార్ కు విజ్ఞప్తి చేశారు.

# మట్టి లారీ ఓవర్ స్పీడ్ వల్లే మేరుగు కుమారస్వామి దుర్మరణం

**బాదితుని కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్**
**ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు భూష్పక సంతోష్ మహారాజ్ డిమాండ్**
**కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కేటాయించాలి ఎస్సిఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గొర్రె రాజు, ప్రధాన కార్యదర్శి జులా రాజెష్ డిమాండ్**

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

పెద్దంపేట గ్రామస్తుడైన మేరుగు కుమారస్వామి(42) శనివారం యదావిదిగా ఉద్యోగ నిమిత్తం పాలకుర్తి మండలం వెళుతుండగా ఉ.10.30 గంటల సుమారుకు బ్రాహ్మణపల్లి ఎక్స్ రోడ్ దాటుతున్న సమయంలో లారీ ఓవర్ స్పీడ్తో గుద్ది వేయడం ద్వారానే బైక్, హెల్మెట్ పగిలి, తల చిట్లి పోయి చనిపోయినట్లు స్పష్టంగా కనిపిస్తుందని, ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు భూషిపాక సంతోష్ మహారాజ్ మాట్లాడుతూ ఇలా చూస్తూ పోతే ఇంకా చాలా ప్రాణాలు గాలిలో కలిసిపోయే అవకాశం ఉందని, వెంటనే ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు స్పందించి మట్టి, బూడిద, ఇసుక వాహనాల ఓవర్ స్పీడ్ నియంత్రించే ఏర్పాటు చేయాలని, అక్రమ దందాలను అరికట్టాలని దుయ్యబట్టారు, లేనిచో ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆఫీసుల ముందు ప్రజా ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల రాష్ట్ర నాయకులు మిట్టపల్లి సతీష్ కుమార్, ఎస్సిఆర్పిఎస్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు గొర్రె రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి జూల రాజేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు, శ్రీనివాస్, అంతర్గ మండల నాయకులు జుల శ్రీకాంత్, వినయ్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అగ్నిమంటలను ఆర్పి వేసిన సీఐ రవికుమార్

**ప్రమాదాన్ని పసిగట్టి నివారించారు**
**ఎర్రగట్టు గుట్ట జాతరకు అగ్ని మంటల ప్రభావాన్ని ఏమాత్రం లేకుండా చేశారు**
**సీఐ అద్భుత ప్రతిభను అభినందిస్తున్న స్థానిక వాసులు**

హన్మకొండ జిల్లా (హాసన్ పర్తి) జై భీమ్ న్యూస్



వరంగల్ పోలీస్ కమిషనరేట్ కాకతీయ బాల మిత్ర పోలీస్ స్టేషన్ పరిధిలో ఎర్రగట్టు గుట్ట ప్రాంతంలోని గుట్టల సమీపాన మంటలు చెలరేగుతున్నాయని స్థానికులతో సమాచారం తెలుసుకున్న కాకతీయ పోలీస్ స్టేషన్ సిఐ రవికుమార్ తన సిబ్బందితో అత్యంత వేగంగా ఘటన స్థలానికి చేరుకొని ఫైరింగ్ ఇంజన్ నీ పిలిపించి స్వయంగా మంటలార్పడాన్ని గమనించిన స్థానికులు సిఐ రవి కుమార్ ను, ఎస్ఐలను, సిబ్బందినీ అభినందించారు. ఒకవైపు ఎర్రగట్టు గుట్ట జాతర అత్యంత వైభవంగా సాగుతుండగా మరోవైపు మంటలు చెలరేగుతున్నయన్న ప్రభావం భక్తులను భయాందోళనకు గురి చేసినప్పటికీ భక్తులను ఎలాంటి ప్రమాదం జరుగకుండా కాపాడటమే కాకుండా మంటల ప్రభావం జాతరపై పడకుండా అత్యంత జాగ్రత్తలు తీసుకొని పోలీస్ ఉన్నత అధికారులకు సమాచారం చేరవేశారు. కేవలం గంట వ్యవధిలోనే పరిస్థితులను చక్కబరుస్తూ మంటలార్పేస్తూ విలువైన పనికి శ్రీకారం చుట్టిన సిఐ రవికుమార్ కు స్థానికులతో పాటు జాతరకు వచ్చిన విశేష భక్తులు అభినందనలు తెలియజేశారు. సిఐ రవికుమార్ మంటలను కట్టడి చేసిన విధానంపై పోలీస్ ఉన్నత అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలతో పాటు క్రైమ్ సిబ్బంది పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# మగ పిల్లలకు సంస్కారం నేర్పిద్దాం

**- మహిళా దినోత్సవ సభలో మంత్రి సవిత**
**- 25 మందికి మహిళా శిరోమణి అవార్డులు**
**- వెల్లి విరిసిన మహిళా చైతన్యం.. స్ఫూర్తిదాయకం.. రక్తదాన శిబిరం**

పెనుగొండ జై భీమ్ న్యూస్ :





ఆడపిల్లల రక్షణ, భద్రత కావాలంటే ముందుగా తల్లిదండ్రులు మగ పిల్లలకు తప్పకుండా సంస్కారం నేర్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత సూచించారు. ఆదివారం పెనుకొండ పట్టణంలోని మార్కెట్ యార్డులో జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు జాబిలి చాంద్ బాషా అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి కవిత విశిష్ట అతిథులుగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, జిల్లా ఎస్పీ రత్న, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ చైర్ పర్సన్ శిల్ప అనుపాటి, త్రిపుర రిసార్ట్స్ అధినేత, సామాజిక సేవకులు కే.గోపీనాథ్, హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. నేటి సమాజంలో బాలికలు, మహిళలపై అఘాయిత్యాలు జరగకుండా ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా అడ్డుకోవాలన్నారు. నేడు అన్ని రంగాల్లో మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తుండడం అభినందనీయమన్నారు. మహిళలను వేధించినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మగ శిశువుకు జన్మనిచ్చిన ప్రతి తల్లి చిన్నప్పటి నుంచే వారికి సంస్కారాన్ని నేర్పాలన్నారు. అప్పుడే స్త్రీల పట్ల సమాజంలో గౌరవభావం పెరుగుతుందన్నారు. జిల్లాలో మహిళా చైతన్యం, రక్షణ కోసం జిల్లా ఎస్పీ రత్న తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని కొనియాడారు. రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీత మాట్లాడుతూ పెనుకొండ ప్రాంతం మహిళా చైతన్యానికి పెట్టింది పేరన్నారు. ఎంతోమంది ధీర మహిళలు అనేక సంక్షోభాల్లో ధైర్యంగా ముందుకొచ్చి తమ కుటుంబాలకు అండగా నిలబడ్డారన్నారు. ప్రతి బాలిక విద్యార్థి దశ నుంచే చదువుతోపాటు సామాజిక చైతన్యాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. నైతిక విలువలతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందన్నారు. మహిళలపై జరుగుతున్న నేరాలను నియంత్రించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. జిల్లా ఎస్పీ రత్న మాట్లాడుతూ ఆపద సమయాల్లో మహిళలు శక్తి యాప్ ను ఉపయోగించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ మొబైల్ లో శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకుంటే ఎలాంటి విపత్కర పరిస్థితుల్లో అయినా శక్తి టీం సకాలంలో సంఘటన స్థలానికి చేరుకుని మహిళలను రక్షిస్తుందన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో బాలికలు, మహిళల భద్రత కోసం అనేక చైతన్యవంతమైన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. మహిళలను వేధిస్తే ఏ స్థాయి వారిపై నైనా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత, ఎస్పి రత్న కలిసి తమ మొబైల్ ఫోన్లను ఆపరేట్ చేస్తూ, సభకు హాజరైన మహిళలచే శక్తి యాప్ ను డౌన్లోడ్ చేయించారు. సభాధ్యక్షులు జాబిలి చాంద్ బాషా మాట్లాడుతూ ఆధునిక మహిళలు చరిత్రను తిరగ రాస్తారని, మహిళా లోకంలో మరింత ఆత్మస్థైర్యం పెంపొందించడమే లక్ష్యంగా జిల్లా రచయితల సంకమా ఆధ్వర్యంలో ఇలాంటి చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నమన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తిని పెనుగొండ తో పాటు జిల్లాలోని మహిళలందరూ పెంపొందించుకోవాలని కోరారు. వివిధ రంగాల్లో ఉన్నత స్థాయిలో నిలిచిన మంత్రి సవిత, ఎమ్మెల్యే పరిటాల సునీత, ఎస్పీ రత్న, ఆర్డిఓ సువర్ణ మొదలైన మహిళా మణులే నేటితరం మహిళలకు ఆదర్శమన్నారు. పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ మాట్లాడుతూ ధైర్యమే రక్షణ కవచంగా.. చదువే లక్ష్యంగా బాలికలు ముందడుగు వేయాలన్నారు. షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ చైర్ పర్సన్ శిల్ప అనుపాటి మాట్లాడుతూ గొప్ప గొప్ప మహిళల స్ఫూర్తితో తమ జీవితాలను సగటు మహిళలు ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. మహిళలు, బాలికలకు చేయూతనందించేందుకు తమ ట్రస్ట్ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీసీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జయ శ్రీ,, కోగి జై చంద్రారెడ్డి, ఎంక్యూఎ గ్లోబల్ ట్రస్ట్ చైర్మన్ కలీముల్లా, పెనుగొండ ఘనగిరి లలిత కళా పరిషత్ అధ్యక్షులు మాధవ నాయుడు, జిరసం సభ్యులు జయసింహ, నరేంద్ర రెడ్డి, డాక్టర్ ఉద్దండం చంద్రశేఖర్, ఉమర్ ఫరూక్, సత్య నిర్ధారన్, పోతులయ్య, క్రిస్టఫర్, హాలీమా, లక్ష్మీ శ్యాం తదితరులు పాల్గొన్నారు.

**25 మందికి మహిళా శిరోమణి పురస్కారాలు**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో మంత్రి సవిత, ఎమ్మెల్యే పరిటాల సునీత, ఎస్పి రత్న చేతులమీదుగా వివిధ రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న 25 మంది మహిళలకు మహిళా శిరోమణి పురస్కారాలను ప్రదానం చేశారు. పి. సువర్ణ (ఆర్.డి.ఓ, పుట్టపర్తి),

డా. వి.రజిత(అసిస్టెంట్ డైరెక్టర్, ఆర్కియాలజి, ఉమ్మడి అనంతపురం జిల్లా)

సుమన జయంతి (డైరెక్టర్,బి.సి.యస్. స్టడీ సర్కిల్, ఉమ్మడి అనంతపురం జిల్లా),

డా. హేమలతా సిస్టర్ (బ్రహ్మకుమారి విశ్వవిద్యాలయం),

డా. షహీద సుల్తాన(డైరెక్టర్, కబీర్ హెర్బల్ యునాని సెంటర్, కర్నూల్), నవ్యశ్రీ, (ఒలంపిక్ హార్స్ రైడర్), సులోచనా దేవి ( ప్రముఖ రచయిత్రి, హిందూపురం),

కొమ్మినేని నాగమణి (మనోహరి బ్యూటీ పార్లల్, అనంతపురం),

డా. ఆయెషా దుర్దాన, సివిల్ అసిస్టెంట్ సర్జన్, హిదూపురం), అరుణజ్యోతి, (మాతృశ్రీ వృద్ధాశ్రమం హిందూపురం), పి.హలీమా, ఉత్తమ ఉపాధ్యాయురాలు, కదిరి), యు.జయశ్రీ యాదవ్, (మోటర్ వెహికల్ ఇన్ స్పెక్టర్, హిందూపురం),

పుష్పలత, (ప్రముఖ కవయిత్రి, బెంగళూరు)

సుజాత, (మెహర్ బాబా వృద్ధాశ్రమం, ధర్మవరం), జి.ఉమాదేవి (వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీ కళాపీఠం, అనంతపురం), మల్లిక, (ఎడిటర్ ,జాబిలి మాసపత్రిక),

వి.పి.మంజుల దుర్గ నవీన్ ( కౌన్సిలర్, హిందూపురం)

కె.అరుణ, పంచాయతీ సెక్రటరీ(కొడిగెనహళ్ళి),

సుగమ్య శంకర్ (సినీనటి, మిస్ సౌత్ ఇండియా),

దీపిక పి.యస్ (కర్ణాటక బ్యాంక్ మేనేజర్, పెనుకొండ)

జి.రాధ, (భౌతికశాస్త్ర ఉపన్యాసకులు, పెనుకొండ)

జయవరపు మనీషా, (ఎ.పి.జి.పి, పెనుకొండ),

యం.సుహాసిని (సప్తగిరి హోటల్, పాలసముద్రం),

లక్ష్మీశ్యామ్, (సామాజిక సేవ),

పి.సుజాత (అభయ ప్రింటర్స్ సోమందేపల్లి) అతిధుల చేతుల మీదుగా పురస్కారాలు అందుకున్నారు. ప్రగతి ఆంగ్ల మాధ్యమ పాఠశాల చిన్నారులు చేసిన శాస్త్రీయ నృత్యం, భీమ లింగా బృందం ఆలపించిన మహిళా చైతన్య గీతాలు విశేషంగా అలరించాయి. సమాజ సేవకులు కే గోపీనాథ్ జన్మదినం సందర్భంగా ఆర్డిఓ సువర్ణ, శిల్పా చేతుల మీదుగా భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పలువురు మహిళలు, యువకులు రక్తదానం చేశారు. జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ఘనంగా ముగిసింది.

# ప్రజా విమోచన చలువలి (సమతా వదా) సంఘంలో చేరినా అదూరు దేవరాజ్

బెంగళూరు జై భీమ్ న్యూస్ :

ప్రజా విమోచన చలువలి ( సమతా వదా ) సంఘంలో చేరినా అదూరు దేవరాజ్, ఆదివారం రోజు బెంగుళూరు నగర జిల్లా అనేకల్ తాలూకా పరిది లోని జనతా కాలనీ లోని అనేకల్ మెయిన్ రోడ్డులోని అంబేద్కర్ భవన్‌లో జరిగిన చేరిక సందర్భంగా పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు యాద వనహళ్లి కృష్ణప్ప, ఆదూరు దేవరాజ్.కె, మల్లిల మళవల్లి అధ్యక్షుడు మద్దూరుప్ప. నాగరత్న, ఆనేకల్ తాలూకా అధ్యక్షురాలు రాజరాజేశ్వరి, దేవనహల్లి తాలూకా బాదర హళ్లి మమత.జీ మరక్క, భవ్య, పలువురు మహిళా నాయకులు, మరియు పీసీసీఎస్, హీరండహళ్లి వెంకటేష్, జెసీబి మూర్తి, ఆదూరు చంద్రప్ప సీనియర్లు, దేవనహళ్లి తాలూకా విశ్వనాథ్ పుర శ్రీనివాస్, బెంగళూరు తూర్పు తాలూకా, దొడ్డబనహళ్లి మునిరాజ్, దొడ్డబనహళ్లి వెంకటేశప్ప, దొడ్డబనహళ్లి బాలరాజ్, దొడ్డబల్లాపూర్ తాలూకా, బెంగుళూరు రూరల్ జిల్లా, తూబుగెరె హొబలి, వాసుదేవనహళ్లి ముక్కంద మునికృష్ణ, కురుబారహళ్లి సురేష్ మరియు రవి మరియు వారి వెంట ఉన్న అదూరు దేవరాజ్ అభిమాన గ్రామ పెద్దలు, బెంగుళూరు ఉత్తర గ్రామ పెద్దలు. యువ జన విభాగానికి చెందిన హెబ్బాళ్ మునిరాజ్, పిల్లన్న గార్డెన్ రాజా ఉరుఫ్ జాన్సన్, గొట్టిగెరె మునిరాజ్ మరియు అతని స్నేహితులు, గోపి అనేకల్ తాలూకు, అనేకల్ వెంకటేష్, అనేకల్ దేవరాజ్, మొత్తం 90 మంది పాల్గొన్నారు.





